ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 4 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## ఫ్యూచర్ సిటీలో వేయి కోట్ల
# పెట్టుబడికి అంగీకారం



**జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం**
**వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి**
**సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ–లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం–టె–ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు– ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ పాంట్లను ఏర్పాటు– చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు–బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ..మిగతా 2లో




## వక్ఫ్ చట్టబద్ధతపై
# 'సుప్రీం' స్టేటస్ కో!

### మే 5న మళ్లీ విచారణ

**చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి**
**పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** వక్ఫ్ చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం రోజులు గడువు కోరగా.. సీజేఐ జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు అప్పటి వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం తెలిపింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కేసు విచారణను మే 5వ తేదీకి వాయిదా వేసింది. వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించొద్దని సర్వోన్నత న్యాయస్థానం కేంద్రానికి సూచించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపించారు. ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉందన్నారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగా, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారన్నారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని తెలిపారు.

## మరోమారు రాహుల్
# అమెరికా పర్యటన

### 21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ–లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడిరచారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి.






## తెలంగాణ గ్రూప్-1
# నియామకాలకు బ్రేక్

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్–1 నియామక పక్రియకు బ్రేక్ పడిరది. గ్రూప్–1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు– తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి–కై–న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ–జీపీఎస్సీని ఆదేశించింది.

## గ్లోబల్ యంగ్ లీడర్‌గా
# రామ్మోహన్ నాయుడు

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన**
**తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి



చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉ ంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు.

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

**ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు**
**సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి**
**విరీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ–ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ– లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు ..మిగతా 2లో

## సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు
# హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

**రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు**
**మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ విరీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ–పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు ..మిగతా 2లో





# రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి బీజేపీకి భయం మొదలైంది

### వరంగల్ ఎంపీ కడియం కావ్య

### రాజకీయ కక్షతోనే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతల పేర్లు నమోదు

### మా పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుంది...?

### బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదు

### కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారూ

వరంగల్ ఏప్రిల్ 17బీ (ప్రభాత ఉదయం బ్యూరో) దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి బీజేపీకి భయం మొదలైందని, అందుకే ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ను ఉపయోగించుకుని తప్పుడు కేసులు పెడుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్లో సోనియా, రాహుల్ గాంధీల పేర్లను చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మీడియాతో మాట్లాడుతూతమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని వరంగల్ ఎంపి డా.కడియం కావ్య ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక రాజకీయ కక్షతోనే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. బీజేపీ ఎన్ని కేసులు పెట్టినా తమ పోరాటం ఆగదని, కేంద్రంలో బీజేపీని గద్దెదించే వరకు రాహుల్ పోరాడుతూనే ఉంటారన్నారు. బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో వేయి కోట్ల పెట్టుబడికి అంగీకారం

మొదటి పేజీ తరువాయి...

ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దైకి సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.




# సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం

### కొత్త ఉత్పత్తులపై ఆసక్తిగా తెలుసుకున్న సిఎం

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచ్కెరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచ్కెరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్ లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టుఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్

# అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు

### "దళితరత్న" అవార్డు గ్రహీతలకు సన్మానం

వరంగల్, ఏప్రిల్ 17,( ప్రభాత ఉదయం బ్యూరో): హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణ అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం కాజీపేట చౌరస్తా నుండి డిజిల్ కాలనీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది . కాజీపేట చౌరస్తాలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ర్యాలీని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిన్నపెల్లికొమురయ్య ,జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ ప్రారంభించారు. ఈ సమావేశానికి అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు దేవయ్య అధ్యక్షతన జరిగినది. తొలుత కార్యదర్శి రామగిరి శ్రీనివాసు స్వాగతం పలుకగా, చిన్న పెల్లి కొమురయ్య జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ ,జగ్జీవన్ రామ్ దళిత జాతికి రెండు కళ్ళ లాంటివారని,ఒకరు రాజ్యాంగాన్ని రచించిన రైటర్ అంబేద్కర్ అయితే, మరొకరు రాజ్యాంగాన్ని అమలు చేయుటలో ఫైటర్ గా పార్లమెంటులో పోరాడిన వ్యక్తి జగజీవన్ రామ్ అని కొనియాడినారు. వీరిద్దరిని బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ఈ బీసీ వర్గాలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు వీరి జయంతి వర్ధంతి కార్యక్రమాలను భావితరాలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఇతరులకు ఆదర్శవంతంగా ఉండే విధంగా ముందుకు నడిపించాలని తెలియజేసినారు. అనంతరము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలలో సర్వీసు చేసి రిటైర్ అయిన మాదిగ ఉద్యోగులను అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించినారు. సన్మానం పొందిన వారిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ మారపాక కట్ట స్వామి, కొంకటి వీరబాబు ,సందెల వెంకటస్వామి ,నదునూరి



బలరాం, బొడ్డు దేవయ్య, నదునూరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, మల్లేష్ నాగేష్ ,రత్నం, రేణుగుంట్ల రమేష్ బట్టు సమ్మయ్య, బిర్రు ఏకాంబరం ,మల్లయ్య టీచర్, తదితర 50 మందిని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన" దళిత రత్న "అవార్డు గ్రహీతలు ఖాజీపేట పట్టణానికి చెందిన దళిత ముద్దుబిడ్డ విలేకరి కటుకూరి కిషోర్ దళిత రత్న అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి రేణిగుంట్ల ఉమా మహేష్ కు దళిత రత్న అవార్డు ,హనుమకొండ నివాసి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి దళిత రత్న అవార్డు రావడము జరిగింది. వీరి ముగ్గురిని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేత జిల్లా అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ ,షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ దళిత ముద్దుబిడ్డ సందెల విజయ్ కుమార్, అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం సభ్యులు మేకల మల్లికార్జున్, మేకల హరికృష్ణ, కొండ్ర తిరుపతి, నదునూరి ప్రసాద్ ,గాదే సామేలు, గాజుల విజయ్ ,రాజారపు క్రాంతి కుమార్ ,బట్టు సమోధర్, పొలిమేర గోపి, బట్టు శ్యామ్, నందిపాక శంకర్, నాథరి శ్రీనివాస్, కందుకూరి రాజు, నాతరి రాజన్న, నద్దునూరి నాగేష్ ,నదునూరి రాజా లక్ష్మణ్ ,నదునూరి దుర్గాప్రసాద్, తాళ్లపల్లి థామస్ ,రేణిగుంట్ల రాజకుమార్ , మునిగాళ్ళ దాస్ తదితరులు హాజరై అంబేద్కర్ జగ్జీవన్ రామ్ లకు నివాళులర్పించారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకు

# భూభారతి చట్టం

### ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

### రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

వరంగల్ ,ఏప్రిల్ 17 ( ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోనిహాసన్పర్తి మండల పరిధి లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్స్ నందు హసన్పర్తి మండల రైతులకు భూభారతి చట్టం పై రైతుల కునిర్వహించే అవగాహన సదస్సు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈచట్టంతీసుకువచ్చిందన్నారు మీకుఇచ్చినమాటనునిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ




సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ,ఆర్డీవో రమేష్ రాథోడ్, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో కర్ణాకర్ రెడ్డి, ఏవో అనురాధ, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి, పెగడపల్లి , వంగపహాడ్ సొసైటీల చైర్మన్లు జిల్లా ఉదయ రెడ్డి, చల్లా గోపాల్ రెడ్డి, మెరుగు రాజేష్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ, రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి మహిళా అధ్యక్షురాలు జోరిక పూలక్కా, మండల గ్రామస్థాయి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన విరీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు ఆధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడిరది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ప కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.




### సోనియా, రాహుల్‌లపై ఇడి ఛార్జ్‌షీటు

# హైదరాబాద్ ఇడి కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

మొదటి పేజీ తరువాయి...

తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని విరీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడిరది లేదని అన్నారు. స్వాతంత్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదల్కెందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి విరీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్య సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు

## దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని

# కేసుల పేరుతో బెదిరిస్తున్నవా మోడీ?

**అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు**

**ప్రతిపక్షాల గొంతును అణిచివేసేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను లక్ష్యంగా చేసుకున్నారు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీట్ లో చేర్చడానికి నిరసనగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడి కార్యాలయం ముందు చేపట్టిన నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుంది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ, ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని స్పష్టమవుతుంది. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. ఇది పూర్తిగా బోగస్ ఛార్జ్ షీట్, బోగస్ కేసు. వాస్తవం ఏమిటంటే,12 సంవత్సరాల నాటి కేసులో ప్రభుత్వం 365వ రోజున ఎటువంటి ఆధారాలు లేనందున ఛార్జ్ షీట్ దాఖలు చేయాల్సి వచ్చిందని, ఆ కేసులో ప్రభుత్వం మనీలాండరింగ్ అభియోగం మోపింది, అక్కడ ఒక్క పైసా కూడా మార్పిడి చేయబడలేదు. ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, ఇవ్వలేదు, ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదు. అనే కేసులో బిజెపి అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఒక్క ఆస్తి కూడా బదిలీ చేయబడలేదు. యంగ్ ఇండియన్ అనేది లాభాపేక్షలేని - సెక్షన్ 25 కంపెనీ, ఇది దాని వాటాదారులలో ఎవరికీ డివిడెండ్ లేదా జీతం చెల్లించదు. నెహ్రూ జీ దేశం కోసం మూడు వార్తాపత్రికలను ప్రారంభించారు. - నేషనల్ హెరాల్డ్, నవజీవన్, క్వామి ఆవాజ్ నెహ్రూజీ కాలంలో ప్రారంభమైన ఒక వార్తాపత్రిక క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది, కాంగ్రెస్ దానిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నించింది, అందులో అవినీతి ఎక్కడ ఉంది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ తప్ప మరే ఇతర పార్టీపైనా వారు ఎందుకు కేసులు పెట్టరు? బిజెపిలో చేరిన తర్వాత ఈడీ, సీబీఐ కేసులు నమోదైన వారికి ఏమైంది? ఎన్నికేసుల్లో ప్రాసిక్యూషన్ జరిగింది? దేశంలో ఎవరిపైన ఈడీ కేసులు ఉన్నాయో, వారు బీజేపీలో చేరిన వెంటనే వారి కేసులు మూసివేశారు. దీన్ని బట్టి చూస్తే ఈడీ ఒక చిలుక అని, అది బీజేపీ కోసం పనిచేస్తుందని తెలుస్తోంది. దేశం కోసం లెక్కలేనన్ని త్యాగాలు చేసిన కుటుంబంపై ఈర్ష్య తీసుకోవడం బిజెపి రాజకీయ ఎజెండా, ప్రతీకార స్ఫూర్తి కనిపిస్తుంది అన్నారు. అధికార మత్తులో ఉన్న మోడీ ప్రభుత్వం, ఈడి ద్వారా ప్రతిపక్షాలను భయపెట్టడానికి ప్రయత్నిస్తోంది. పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా నిరాధారమైన కేసులు మోపుతూ వారిని వేధిస్తున్నారు అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది ఇది ఎల్లకాలం నడవదు కాంగ్రెస్ పార్టీ సైనికులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేద్దాం అన్నారు.



## భూ వివాదాల పరిష్కారానికి భూభారతి ఎంతగానో దోహదపడుతుంది

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం గద్వాల్ వ్యవసాయ మార్కెట్ యార్డు లోని భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు , 18 నిబంధనలున్నాయని తెలిపారు. గతంలో ధరణిలో మన జిల్లా టాప్ 10 స్థానంలో ఉందాని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్‌ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత నిబద్ధతతో పని చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూములపై పట్టాలను రద్దు చేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని,భూ భారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.మే 1వ తేదీ నుంచి గ్రామ పాలన అధికారుల నియామకంతో భూ సమస్యలు సులభతరం అవుతుందని తెలిపారు.గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాస రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సుభాన్ గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం)ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర హనాలు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన ధరూర్ మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. మాల్ దొడ్డి గ్రామానికి చెందిన కుర్వ రాము గద్వాలలో పనులు ముగించుకొని ధరూర్ మీదుగా మాల్‌దొడ్డి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లుతున్నాడు. అదే సమయంలో కేటి దొడ్డి గ్రామానికి చెందిన రేవన్న గద్వాల కు బైక్ పై వెళ్తున్న క్రమంలో ధరూర్ శివారులో గల ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలోకి రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయి తీవ్రగాయాల పాలయ్యాయి. రోడ్డుపై గుంతలు పడటంతో గుంతను తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో మాల్ దొడ్డి కుర్వరాములు , కేటిదొడ్డి రేవన్నకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధరూర్ నుంచి గద్వాల్ వెళ్లే దారిలో రోడ్లు గుంతలమయంగా మారిందని, గుంతలు తప్పించే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రహదారి మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కేటిదొడ్డి, ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం)రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం గోపాల్, సెంటర్ ఇంచార్జీ అమృత అన్నారు. గురువారం కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన సన్న, లావు వడ్లకు క్వింటాళుకు రూ.2,320 మద్దతు ధర అందిస్తామన్నారు. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ అదనంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సమాఖ్య గ్రామ అధ్యక్షురాలు రాజేశ్వరీ, కోశాధికారి నారాయణమ్మ, బుక్ కీపర్ తిమ్మప్ప, సిసి తిమ్మక్క, మాజీ సర్పంచ్ అంజనేయులు, నాయకులు రంగస్వామి, భీంరెడ్డి సంజీవ్, రంగప్ప, వీరేష్, ఖాజా గోవింద్ రంగరాడ్డి, పవన్, రాంరెడ్డి, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం అందించడంలో

# అంగన్వాడీలే కీలకం

**మాధవి, ఐసీడీఎస్ సూపర్వైజర్ చెన్నూర్**

**ఎల్లక్కపేట అంగన్వాడి టీచర్ సుమలత**



చెన్నూర్, ఏప్రిల్ 17. (ప్రభాత ఉదయం) : గర్భిణీ స్త్రీలకు, పసి పిల్లలకు పోషకాహారం అందించడంలో అంగన్వాడీ సెంటర్లే కీలకమని కిష్టంపేట సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రోజున ఎల్లక్కపేట అంగన్వాడీ కేంద్రంలో పలువురు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారం, ఎదిగే పిల్లలకు, బాలింతలకు పోషకాహార ప్రముఖ్యతను గూర్చి ఆమె అవగాహన కల్పించారు. అనంతరం ఎల్లక్కపేట అంగన్వాడి టీచర్ సుమలత ఆధ్వర్యంలో, పలువురు గర్భిణీలకు శ్రీమంతంతో పాటు పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## కక్షసాధింపుతోనే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

**అక్రమ కేసులతో గాంధీ కుటుంబాన్ని లొంగదీసుకోవాలని ప్రధాని మోదీ ప్రయత్నం**

**టీపీసీసీ ఆధ్వర్యంలో బిజెపి రాజకీయ వేధింపులకు నిరసన**

**ఈడి కార్యాలయం ముందు ధర్నాలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**




కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదును ఖండిస్తూ నిరసిసగా గురువారం హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో టీపీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ఇంచార్జ్ సెక్రటరీ విశ్వ నాథం, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలిసి కుత్బుల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ ధర్నాలో పాల్గొని మోదీ ప్రభుత్వని వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలిచ్చే కుటుంబాన్ని కేసుల పేరుతో మోడీ వేధిస్తున్నారని అన్నారు. నీ అక్రమ కేసులకు భయపడేటోళ్లు ఎవరూ లేరు. ఈడీ వచ్చినా..మోడీ వచ్చినా తగ్గేదేలే... రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ఆరాధన చూడలేక, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక మా పార్టీ అగ్రనాయకులపై కక్షపూరిత కేసులు బనాయిస్తున్నారని అని అన్నారు. బిజెపి ప్రభుత్వం, నరేంద్ర మోడీ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, ప్రజా సంక్షేమాన్ని మర్చిపోయి, ప్రతిపక్ష పార్టీలపై కేసులు పెట్టే పనిలో ఉన్నారని అన్నారు. స్వాతంత్ర సమరంలో త్యాగం చేసి, భారతదేశ సర్వసంపదను సమకూర్చినది కాంగ్రెస్ పార్టీ అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై పేర్లును ఛార్జిషీట్ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 27న వరంగల్‌లో బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) భారత రాష్ట్ర సమితి 25వ సంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న"రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని ఆయన నివాసం వద్ద సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.



## జవహర్ నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ లో మౌనిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్న సహకారంతో రూ.15 లక్షలతో వేసిన సిసి రోడ్డును ఏఈ రాధాకృష్ణ, స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. అనంతరం కాలనీవాసులు రోడ్డు వేసినందుకు కార్పొరేటర్ కి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రాము ముదిరాజ్, ఎస్ఆర్ఎంటి వెంకటేష్, శ్రీనివాస్, జితేందర్, కీర్తి, ఉమారాణి, చిట్టీ, జయమ్మ, ఉమాడి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం) మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి వివి నరసింహ జి రాజు పిలుపునిచ్చారు గురువారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పిలుపునిచ్చాయని తెలిపారు ఈ సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రైతు సంఘం సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలిపారు కేంద్ర బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల చట్టాలకు సవరణలు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఉపాధి హామీని దూరం చేస్తూ రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు దేశ సహజ సంపదను కొంతమంది పెట్టుబడి దారులకు అప్ప జెప్పి కార్మికులు కర్షకులు రైతాంగాన్ని యాజమాన్యాలకు బానిసలుగా చేసే విధానాలకు పాల్పడుతున్నదని విమర్శించారు జోగులాంబ గద్వాల జిల్లాలోని కార్మికులు కర్షకులు ఉపాధి కూలీలు మే 20న పని బంద్ చేసి సార్వత్రిక సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జయన్న పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కొత్తకోట, ఏప్రిల్ 17 ( ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలోని ముస్లిం, మైనార్టీల కు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఆదుకునే దిశగా ప్రభుత్వం, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోయేజ్, ముజీబ్, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం



వరంగల్, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం బ్యూరో): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధి లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో స్వరాజ్యం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య , వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యా శారద దేవి ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత క్యాంటీన్ నిర్వాహకులు ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు క్యాంటీన్ నిర్వాహకులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలను చేసి ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలు ఉపాధి పొంది,ఆదాయాన్ని పెంచుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు. మహిళామణులు ఈ క్యాంటీన్ బాగా నడుపుకొని , ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా స్వయం ఉపాధి పొందడానికి స్వశక్తి మహిళలకు మహిళా శక్తి క్యాంటీన్లను ఉపయోగపడతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తూ తెలంగాణ ప్రభుత్వం 2025-26వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్, కార్పొరేటరర్లు తూర్పాటి సులోచన - సారయ్య, జున్ను శీభరాణి - అనిల్, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, మెప్మా పి.డి రేణుక, సీఈవో శ్రీలత, టిఎంసి రమేష్, ఆర్పీలు సుకన్య, శ్రీలత, అధికారులు క్యాంటీన్ నిర్వాహక మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి: ఎస్పీ రావుల గిరిధర్

### కొత్తకోట పోలీ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ: విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

### అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగంగా మద్యం సేవించడంపై కఠిన చర్యలు తీసుకోవాలి

కొత్తకోట, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్టేషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణను తనిఖీ చేసినారు. పోలీ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ నందు నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఫిర్యాదుదారలతో గౌరవంగా, మర్యాదగా నడుచుకుంటూ వారికి పోలీసు సేవలపట్ల నమ్మకం కలిగేలా త్వరితగతిన ప్రాథమిక దర్యాప్తు పూర్తిచేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇతర సామాగ్రి పరిశీలించారు. సీసీ కెమెరా కంట్రోల్ సెంటర్ ను పరిశీలించారు, పట్టణంలో సీసీ కెమెరాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలి, సీసీ కెమెరాల యొక్క ఉపయోగం ప్రజలకు వివరించాలని తెలిపినారు. రౌడీ షీటర్స్ పై, ల్యాండ్ గ్రాబర్స్ పై నిఘా ఉంచాలి ఇలాంటి వారి నుండి ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు పిర్యాదులు వస్తె వ్యక్తులు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలని తెలిపినారు. జిల్లా కేంద్రంలో పెరుగుతున్న ప్రజల రద్దీ వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ అత్యంత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వాహనాలు నడుపుతూ ఇతరులను ఇబ్బందులకు గురి చేసే విధంగా పెద్ద శబ్దాలతో వాహనాలు నడిపే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని వాహనాలు సైతం సీజ్ చేయాలని తెలిపినారు, పట్టణంలో నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పల్పడేవారిపై, బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ నిర్వహిస్తూ కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గమనించాలని అన్నారు. జాతీయరహదా సీసీ వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే ఎన్ఫోర్స్మెంట్ కేసులు చేయాలని ఆదేశించారు.పోలీసు సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియపరచాలి, అందరూ కలిసి పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, ఆనంద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



పవన్ మృతదేహం

# బెట్టింగ్ యాప్‌కు ఎంటెక్ చేస్తున్న విద్యార్థి బలి

బుద్వేల్, ఏప్రిల్17 (ప్రభాత ఉదయం): బెట్టింగ్ యాప్ ఓ విద్యార్థి బలి అయ్యాడు. బెట్టింగ్ యాప్ ద్వారా డబ్బులు పోగొట్టుకున్నాననే మానసిక ఒత్తిడి కి లోనైన ఆ విద్యార్థి బుధవారం సాయంత్రం తాను అద్దెకుంటున్న ఇంట్లో ప్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి...... గద్వాల్ కు చెందిన పెద్ద నర్సింహులు కుమారుడు పవన్ (25) మాసబ్ ట్యాంక్ లో ఎంటెక్ చేస్తున్నాడు. అతను స్నేహితులు ఎన్.గౌతమ్, రోహిత్ లతో కలసి అత్తాపూర్ రెడ్డి బస్తీలో ఓ గది అద్దెకు తీసుకుని నివాసం ఉం టున్నారు . బెట్టింగ్ యాప్ ద్వారా పవన్ నష్టపోవడంతో ఆయన తన తండ్రి పెద్ద నర్సింహులు కు ఫోన్ చేసి బాదపడ్డాడు. తాను బెట్టింగ్ యాప్ లో నష్టపోయానని చెప్పుకున్నాడు. దీంతో కుమారుని ధైర్యపరిచి భయపడవద్దని చెప్పిన తండ్రి రూ. 98.200లను వివిధ దశలలో కుమారునికి పంపించాడు. బుధవారం సాయంత్రం 7 గుటలకు పవన్ నివాసం ఉంటున్న పక్క ఇంట్లో ఉండే శ్రీకాంత్ అనే వ్యక్తి పెద్ద నర్సింహులు కు ఫోన్ చేసి అత్తాపూర్ లో అద్దెకుంటున్న పవన్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. బెట్టింగ్ లో పవన్ ఐ ఫోన్ 15, రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ ను కూడా పోగొట్టుకున్నాడని తెలిపారు. బెట్టింగ్ యాప్ లో నష్టపోయిన పవన్ ఉరి వేసుకుని మరణించడం బాధాకరమని, ఈ విషయంలో పోలీసులు విచారణ చేసి తగు న్యాయం చేయాలని కోరారు.

# తప్పుడు ప్రసారాలు చేసేవారిపై చర్యలు

బుద్వేల్, ఏప్రిల్17 (ప్రభాత ఉదయం) : హిమాయత్ సాగర్ ఔటర్ రింగోరోడ్డు ఎగ్జిట్ 17 వద్ద రెండు రోజుల క్రితం ఓ ప్రభుత్వ ఉద్యోగి టోల్ ప్లాజా సిబ్బంది తో గొడవ పడగా, అర్జీవీ లో టోల్ సిబ్బందిపై రెచ్చిపోయిన రంగారెడ్డి కలెక్టర్ అని ప్రసారమయ్యింది. దీనిపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి స్పందిస్తు రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 17 వద్ద టోల్ సిబ్బం దిపై జరిగిన దాడికి తనకు ఎలాంటి సంబందం లేదని, ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రసారం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రసారాలు ఇక ముందు పునరావృతం కాకుండ చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారని రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఓ ప్రకటన లో తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎం ఎ నయీమ్



బుద్వేల్, ఏప్రిల్17(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ తాలుకా ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ చైర్మన్, రాజేంద్రనగర్ వాస్తవ్యులు ఎం.ఎ నయీమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం శం షాబాద్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి సమక్షంలో ఎం ఎ నయీమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎం ఎ నయీమ్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షునిగా, రాజేంద్రనగర్ తాలుకా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ గా పనిచేశారు. ఆయన వాలంతరీ లో ఏఈ గా పనిచేసి పదవీ విరమణ పొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యోగాలు ఇస్తున్నదని, పేదల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

### కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచేలా

# విద్యార్థులు చదువులో రాణించాలి

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య.. అలరించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు



వరంగల్ ,ఏప్రిల్ 17,( ప్రభాత ఉదయం బ్యూరో): హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఓరుగల్లు కు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న జలమండలి కార్యాలయం ముందు బీజేపీ అధ్వర్యంలో ధర్నా





కాటేదాన్ పార్టీ కార్యాలయం లో సమావేశమైన బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్, ఏప్రిల్17(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో మంచినీటి సమస్య, డ్రైనేజీ సమస్యల పై ఈ నెల 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బుద్వేల్ లో గల రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. గురువారం కాటేదాన్ లోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమ ంలో బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ, మైలారేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్. చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ ఎన్.మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, చేవెళ్ల పార్లమెంటు దళితమోర్చా కన్వీనర్ జోగి రవి, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాడెం సుదాకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు ఆడికె రాజు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిలుపు

వరంగల్ ,ఏప్రిల్ 17 ,(ప్రభాత ఉదయం బ్యూరో): బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని, వరంగల్ నగరంలోని కాజీపేటలోని డిజిటల్ కాలనీ కూడలిలో 47, 62, 63వ డివిజన్లకు చెందిన ముఖ్యమైన నాయకులు, స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నలగిరి రమేష్, చుంచు కృష్ణ పాలడుగుల శివతో కలిసి డీజిల్ కాలనీ కూడలిలో పార్టీ జెండాను ఎగుర వేశారు.డీజిల్ కాలనీ కూడలి నుండి మంగళ హారతులు , సుమారు 500 మందితో ప్రచార రథంతో పెద్ద సంఖ్యలో మహిళలు పాదయాత్రగా బయలుదేరి బాపూజీ నగర్ కూడలి నుండి జూబ్లీ మార్కెట్, కాజీపేట కూడలి వరకు ర్యాలీగా బయలుదేరారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై దాస్యం నినాదాలు చేశారు. ఈ నెల 27న ఎల్కతుర్తి క్రాస్ రోడ్ వద్ద జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలో మహాసభ పెద్ద సంఖ్యలో పాల్గొని మహా బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దువ్వా కనకరాజ్, బేదరకోట రంజిత్ కుమార్, పాలడుగుల శివకుమార్, మాజీ కార్పొరేటర్ తండమల్ల రేవతి వేణు మహ్మద్ సోని, సిరిమల్లె దశరథం మర్యాల కృష్ణ, కొండ్ర శంకర్ అప్జల్ బరిగెల వినయ్ దువ్వ నరేష్, మైలారం శంకర్, బండి రామచంద్ర పరిడాల శేఖర్, మహిళా నాయకురాలు బండి రామచంద్ర పరిడాల శేఖర్ మంద శ్రీనివాస్ బొల్లే సుకుమార్ ఈ కార్యక్రమంలో పూర్ణిమ పప్పుల గోవర్ధన్ పోతుల సాంబయ్య విజయ్ కుమార్ మల్ల బసవ యాదగిరి, బారాబరి శ్రీకాంత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చర్చిలలో గుడ్ ఫ్రై డే ప్రార్థనలు




బుద్వేల్, ఏప్రిల్17(ప్రభాత ఉదయం): ఈ నెల 18న రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించడానికి క్రైస్తవ సంఘాలు ఏర్పాట్లు పూర్తి చేశారు. బియేసు క్రీస్తును సిలువ వేసిన విధానాన్ని తలచుకుంటు నలభై రోజుల పాటు ఉపవాసమున్న క్రైస్తవులు గుడ్ ఫ్రైడే రోజున సిలువ పై యేసు క్రీస్తు పలికిన ఏడు మాటలను ద్యానిస్తారు. అందుకోసం క్రైస్తవ సంఘాలు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 11:30 గంటల నుంచి 3 గంటల వరకు చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహిస్తారు.

యేసయ్య సిలువపై పలికిన ఏడు మాటలు :

తండ్రీ వీరు ఏమి చేయుచున్నారో వీరేరుగరు గనుక వీరిని ని క్షమించుము.

నేడు నీవు నాతో కూడా పరదేసులో ఉందువని ని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను.

ఆయన తన తల్లియు తాను ప్రేమించిన శిష్యు డు ఒకచోట నిలిచి ఉండుట చూచి అమ్మా ఇదిగో నీ కుమారుడు అని, తన తల్లితో చెప్పెను . ఆయన తన శిష్యుని చూచి ఇదిగో నీ తల్లి అని అతనితో చెప్పెను . ఆ గడియ నుండి ఆ శిష్యుడు ఆమెను తన ఇంట చేర్చుకొనెను.

ఏలి ఏలి లామా సబక్తా అని పలికెను . ఆ మాటకు నా దేవా నా దేవా నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి అని అర్థము.

నేను దప్పి కొనిచు న్నాననెను.

యేసు ఆ చిరకను పుచ్చుకొని సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను.

అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేక వేసి తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను.

### ఈ నెల 20 ఈస్టర్ ఆరాధనలు

గుడ్ ఫ్రైడే రోజు సిలువ పై మరణించిన యేసు క్రీస్తు మూడవ దినమున మరణాన్ని జయించి లేస్తాడని నమ్మే క్రైస్తవులు ఈ నెల 20న ఆదివారం ఈస్టర్ ఆరాదనలు నిర్వహిస్తారు. యేసయ్య మరణాన్ని జయించి పునరుథానుడై లేచాడని చెబుతు ప్రార్థనలు చేస్తారు. క్రైస్తవ జీవితంలో యేసయ్య పునరుధానమే ప్రాముఖ్యమని చాట్ చెబుతు ప్రార్థనలు చేస్తారు.

# అత్తాపూర్ డివిజన్‌లో నీటి ఇబ్బందులు



కార్పొరేటర్ సంగీత

రాజేంద్రనగర్, ఏప్రిల్17 (ప్రభాత ఉదయం): జలమండలి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాలనీలు, బస్తీల ప్రజలు త్రాగునీటి కోసం అల్లాడుతున్నారని అత్తాపూర్ కార్పోరేటర్ మోండ్ర సం గీత గౌరీశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్‌రీడ ప్రాంతంలో నీటి ఇబ్బందులు ఎక్కువైనాయన్నారు. లైన్ మెన్లు కూడా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎండకాలం రాకముందే నీటి సమస్యలు ఎక్రువైనాయన్నారు. నల్లాలకు మోటార్ లు బిగించవద్దని చెబుతున్నారని, మరి మోటారు పెటకు 0టే ఒక్క చుక్క నీరు కూడా రావడం లేదని వాపోతున్నారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జలమండలి అధికారులు నీటి కష్టాలు రాకుండ చూసుకోవాలన్నారు.

# యువకుడి అనుమానాస్పద మృతి కేసులో ట్రాన్స్ జెండర్, మరో వ్యక్తి రిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) మల్దకల్ మండల కేంద్రంలో యువకుడి అనుమానాస్పద మృతి కేసుకు సంబంధించి ట్రాన్స్ జెండర్ తో పాటు మరొకరిని ఈ రోజు రిమాండ్ చేసినట్లు మల్దకల్ ఎస్సై నందీకర్ తెలిపారు.మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ ఐదు రోజుల క్రితం అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతడి మృతిపై పలు అనుమానాలున్నాయని పేర్కొంటూ, ట్రాన్స్ జెండర్ శివానితో పాటు, మరో ముగ్గురిపై భార్య కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా విచారణ అనంతరం మల్దకాల్ పోలీసులు నలుగురి పై కేసు నమోదు చేశారు. అనంతరం ఈ రోజు ట్రాన్స్ జెండర్ శివాని, రాజు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ, త్వరలో మరో ఇద్దరిని రిమాండ్ కు తరలించడం జరుగుతుందని మల్దకల్ ఎస్సై తెలిపారు.



ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డిని కలిసిన జిల్లా నాయకులు

## ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పిఈటి టీచర్లను నియమించాలని వినతి

కొత్తకోట, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం) జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పిఈటి టీచర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి , రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక క్రీడాల వ్యవహార సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాయకులువినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఎంతోమంది క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని పాఠశాలల్లో పిఈటి ఉపాధ్యాయులు లేక సరైన శిక్షణ అందడం లేదని ఏపీ జితేందర్ రెడ్డి కి వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన జితేందర్ రెడ్డి పాఠశాలల్లో పిఈటి టీచర్ల ను కేటాయించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఏపీ జితేందర్ రెడ్డి ని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ డి నాగార్జున రెడ్డి , కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

దేవరకద్ర, ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పవన్ కుమార్ రెడ్డి ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పలువురు బిజెపి నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర పట్టణంలో గల ఈశ్వర వీరప్పయ్య స్వామి పవన్ కుమార్ రెడ్డి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల నాయకులు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యవేక్షణ లోపం లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టిజీ ఎండీసీ)పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

షాద్ నగర్,ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం):శాసనసభ కమిటీ హాల్ లో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ పనితీరుపై సమీక్ష సమావేశం ను నిర్వహించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి,జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,శాసనసభ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు ఇతర సిబ్బంది తోపాటు రాష్ట్ర ఖనిజాభివృది సంస్థ సెక్రటరీ ఎన్ శ్రీధర్,తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ ఇతర సిబ్బందితోపాటు తెలంగాణ ఆడిట్ జనరల్ మాధవి పాల్గొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణా రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...రాష్ట్ర ఖనిజ సంపదను అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.పర్యవేషణ లోపంతో గతంలో ఇసుక,మైనింగ్ అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర వనరులను సామాన్యునికి అందకుండా చేసి కొందరి ఆదాయమును పెంచిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశానుసారం దళారీ వ్యవస్థను నిర్మూలించి ఇసుకను సామాన్యునికి అందేటట్లు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కృషి చేయటం అభినందనీయం అని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లు కట్టే ప్రతి పేదవాడికి ఇసుకను ఉచితంగా అందించాలానే లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు.సంస్థ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషించాలని కోరారు.

## ఫోర్జరీ సంతకంతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకాలను ఫోర్జరీ చేసి మట్టి మిద్దెను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితురాలు ఆరోపించారు. కేటిదొడ్డికి చెందిన చాకలి గోవిందు యొక్క ఇంటి పై తప్పుడు ఓనర్ షిప్ సర్టిఫికెట్ సృష్టించి, ఇంటిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారంటూ గురువారం చాకలి మాణిక్యమ్మ ఎంపీఓ కృష్ణమోహన్ కు ఫిర్యాదు చేశారు. 2020 సంవత్సరంలో కేటిదొడ్డి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నది ఒకరైతే మరొక్కరి సంతకంతో ఓనర్ షిప్ సర్టిఫికేట్ జారి చేశారని బాధితురాలు ఆరోపింవింది. కుటుంబ సభ్యల ప్రమేయం లేకుండా పంచాయతీ కార్యదర్శి సంతకం పోర్జరీ చేసి తప్పుడు దృవపత్రాలతో తన భర్తకు మాయమాటలు చెప్పి మట్టి మిద్దెను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఎంపీఓను వివరణ కోరగా విచారణ చేపట్టి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

# భూభారతిపై అవగాహన అవగాహన సదస్సు విజయవంతం చేయాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





షాద్ నగర్,ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం):కేశంపేట మండల కేంద్రంలో లోని బిఎస్ వై గార్డెన్ లో నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం భూ భారతి అవగాహన సమావేశం నిర్వహించారు.సుమారు గంటకు పైగా భూభారతి చట్టం పై జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించడం జరిగిందన్నారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు.భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.త్వరలో ప్రతి మండలంలో భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పన చేయాలన్నారు.ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ప్రజలకు సలహాలు,సూచనలు ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.సదస్సుల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను స్వీకరించాలని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంలో విరాషత్ లు,భూ వారసత్వ మార్పు లకు కానీ ఎలాంటి సమస్యలు లేకుండా సమస్యను పరిష్కరించినా రెవెన్యూ అధికారులు ధరణి తో అనేక సమస్యలకు ఆజ్యం పోసి రైతును కష్టాలకు గురిచేసిన కుటుంబ పాలనకు స్వస్తి పలకడానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుక వచ్చిన భూ భారతి చట్టం రైతులకు వారంగా మారుతుందన్ని తెలియజేశారు.రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమస్యలను పరిస్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిడి చమల నాయక్,ఆర్డీవో ఎస్ ఆర్ సరిత, ఎంపీడీవో రాజ్ కుమార్,తహసిల్దార్ అజమ్ అలీ,ఆర్ ఐ నివేదిత,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణ్ రెడ్డి,కృష్ణ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కరుణాకర్,భాస్కర్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడ వీరేశం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప,యువజన సంఘం అధ్యక్షుడు రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు బిస కరుణాకర్ రెడ్డి,పర్వతాలు,శ్రీధర్ రెడ్డి,ఇబ్రహీం,గోపాల్,హరిశ్వర్ రెడ్డి,రాములు,ప్రకాశ్ గౌడ్,మల్లేష్ పాల్గొన్నారు.

## బీహార్ గ్రామ పంచాయతీ ముఖ్యులకు ఎన్ఐఆర్ డీపీఆర్‌లో శిక్షణ





మాట్లాడుతున్న డాక్టర్ జి. నరేంద్ర కుమార్.. శిక్షణలో పాల్గొన్న బీహార్ గ్రామ పంచాయతీ ముఖ్యులు

బుద్వేల్, ఏప్రిల్17(ప్రభాత ఉదయం: రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయ తీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) లో ఏడు రోజుల పాటు పంచాయతీరాజ్ సంస్థల నిర్వాహణ పై బీహార్ కు చెందిన ఎన్నికైన గ్రామ పంచాయతీ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని బీహార్ కు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి జె ఆర్ కే రావు తో కలసి ఎన్ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్ గురువారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బీహార్ కు చెందిన 200 మంది గ్రామ పం చాయతీ ముఖ్యులు పాల్గొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎం. పికైన గ్రామ పంచాయతీలకు వారిని తీసుకువెళ్లి అక్కడ జరుగుతున్న పనితీరును చూపెట్టనున్నారు. అందులో బాగంగా అన్నారం, చేగూర్, రాయ్ కల్, సర్దార్ నగర్, పెద్ద తూప్ర గ్రామాలను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో బీహార్, ఎన్ఐఆర్డీపీఆర్ సంస్థలకు చెందిన అజిత్ కుమార్ సింగ్, డాక్టర్ అంజన్ కుమార్ బంజా, డాక్టర్ ఆర్. చిన్న దురై, డాక్టర్ సి. కతిరేశన్, డాక్టర్ ప్రత్యూష పట్నాయక్. డాక్టర్ ఆర్ అరుణ జయమణి లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్య విక్రయించి మద్దతు ధర పొందాలి



### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

వరంగల్ ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం బ్యూరో): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో పెగడపల్లి పాక్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ఉండాలని అన్నారు. నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, పెగడపల్లి పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, హాసన్పర్తి పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్, నన్నబోయిన రవి, రమేష్, శివ, తో పాటు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వేద పండితులను, గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ యువనాయకుడు వై.రవీందర్ యాదవ్ దంపతులు

షాద్ నగర్,ఏప్రిల్ 17(ప్రభాత ఉదయం):కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ నెల 12న ప్రారంభమైన స్వామివారి ఉత్సవాలు 16 వరకు నిరంతరంగా కొనసాగాయి.మహాగణపతి పూజతో ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వామి వారి ఊరేగింపు,రథోత్సవము,చక్రతీర్థంతో ముగిశాయి. ఐదు రోజులపాటు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను పొందారు.ఇందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడంలో భాగస్వాములైన వేద పండితులను,దేవాలయ అర్చకులను, గ్రామ పెద్దలను, యువతను బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ దంపతులు ఘనంగా సన్మానించారు.బ్రహ్మోత్సవాల నిర్వహణలో మీ పాత్ర వెలకట్టలేనిదని,ప్రతి యేటా స్వామివారి సేవలో ఇదేవిధంగా ధరించాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.స్వామివారి సేవలో పాల్గొనే ప్రతి భక్తుడికి మంచి జరుగుతుందని,సకల శుభాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు.స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల భక్తులు,సమీప గ్రామాల ప్రజలు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్‌మార్కెట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (ప్రభాత ఉదయం): భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608